# ‘యువం’ గణేష్‌ను దర్శించిన ‘తెల్లకాగితం’ చిత్ర బృందం

వనం నాగయ్య, కెరటం న్యూస్

‘తెల్ల కాగితం’ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్ర బృందం ఖమ్మం రేవతి సెంటర్‌లో ఏర్పాటు చేసిన 33 అడుగుల ఎత్తైన నరసింహ వినాయకుడిని సందర్శించింది. ఈ సందర్భంగా చిత్ర బృందం డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఆధ్వర్యంలోని యువమ్ గణేష్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందింది. అనంతరం చిత్ర హీరో రోషన్, హీరోయిన్ నక్షత్ర, నటుడు రాజ్ కుమార్, దర్శకుడు రమేష్ బండ్రెడ్డి, నిర్మాత కృష్ణ కొమ్మలపాటి నిర్వాహకులతో కలిసి ఫొటోలు దిగారు. గణేష్ ఉత్సవాల సందడి మధ్య తమ సినిమా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని చిత్ర బృందం పేర్కొంది. యువతను ఆకట్టుకునే కథాంశంతో రూపొందుతున్న ‘తెల్ల కాగితం’ సినిమా విజయవంతం కావాలని, చిత్ర యూనిట్ సభ్యులందరికీ మంచి విజయాన్ని అందించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. సినిమా ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన ‘తెల్ల కాగితం’ చిత్ర బృందానికి డాక్టర్ కూరపాటి ప్రదీప్, యువమ్ ప్రతినిధులు కుక్కల రాజా, మహేష్ మరియు అభిమానులు ఘన స్వాగతం పలికారు. రేవతి సెంటర్‌లో కొలువైన యువమ్ గణేష్ సాక్షిగా ‘తెల్ల కాగితం’ చిత్ర బృందం సందడి చేయడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.

